



# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 26-08-2022 VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 291 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# దేశ స్వాతంత్ర్య సమరాన్ని ఒక మగ్గం మార్చేసింది

- గతంలో ఏ ప్రభుత్వం చేనేతకు అండగా నిలవలేదు
- నేతన్నల జీవితాలను నా పాదయాత్రలో గమనించా
- వారికి నేనున్నాననే భరోసా అందించా
- అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం అమల్లోకి తెచ్చాం
- మగ్గం ఉన్న ప్రతి నేతన్న కుటుంబానికి ఏడాదికి రూ. 24 వేలు సాయం
- నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి రూ. 96వేల సాయం
- 80,546 మంది నేతన్నలకు రూ. 193.31 కోట్లు జమ
- లంచాలకు అవకాశం లేకుండా నేరుగా ప్రభుత్వ సాయం
- త్వరలో మచిలీపట్నం పోర్టు శంకుస్థాపన
- సామాజిక న్యాయ చరిత్రలో ఇది సరికొత్త అధ్యాయం: సీఎం వైఎస్ జగన్



కృష్ణా జిల్లా, విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఈ దేశ స్వాతంత్ర సమరాన్ని ఒక మగ్గం మార్చేసిందని, అలాంటిది మగ్గం నేసే నేతన్నలకు అండగా తమ ప్రభుత్వం నిలబడుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాలకూ ప్రాధాన్యత ద్వారా సామాజిక న్యాయంలో సరికొత్త అధ్యయానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సీఎం జగన్ తెలిపారు. గురువారం పెడన వద్ద వైఎస్సార్ నేతన్న నేస్తం నాల్గవ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలవలేదని, నేతన్నల జీవితాలను తన పాదయాత్రలో గమనించా గనుకే అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్న నేస్తం పథకం తీసుకొచ్చానని సీఎం జగన్ చెప్పారు. ఇప్పటివరకు వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా లబ్ధిదారులకు రూ. 776.13 కోట్లు సాయం అందించామని ఆయన గుర్తు చేశారు.

ఈ నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి ఏడాది రూ.24 వేల చొప్పున.. ఇప్పటిదాకా రూ.96 వేలు సాయం అందించామని, లంచాలకు అవకాశం లేకుండా నేరుగా ప్రభుత్వ సాయం అందిస్తున్నామని ఆయన అన్నారు. వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ నేతన్న పథకం ద్వారా లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతోందని, ఇప్పటివరకు నేతన్నల సంక్షేమం కోసం రూ.2,049 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, గతంలో ఏ ప్రభుత్వం

## వై.యస్.ఆర్ నేతన్న నేస్తం సాయం విడుదల

### జిల్లాలో మొత్తం 17 మంది లబ్ధిదారులకు రూ.4లక్షల 8 వేలు లబ్ధి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వై.యస్.ఆర్ నేతన్న నేస్తం పథకం ద్వారా 2022 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా నాలుగవ విడత నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పెడన నుండి ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 80,546 మంది నేతన్నలకు రూ.193.31 కోట్లు నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 17 మంది వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకంకింద రూ. 4,08,000 లబ్ధి చేకూరింది. కాగా వై.యస్.ఆర్ నేతన్న నేస్తం లబ్ధి విడుదల

తరువాయి 2లో..



## నేడు విశాఖ జిల్లాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నేడు విశాఖపట్నంలో సాగర తీరాన్ని పరిరక్షించేందుకు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ 'పార్లే ఫర్ ది ఓషన్స్'తో ఒప్పంద కార్యక్రమం, గ్రాడ్యుయేట్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దిగ్గజ మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇచ్చిన వారికి ధ్రువపత్రాలను అందించే కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సీఎం జగన్ శుక్రవారం ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నుంచి బయల్దేరతారు. 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. 10.20 నుంచి

తరువాయి 2లో..

## ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి నగరంలో పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన అమెరికాకు చెందిన పార్లె ఫర్ ది ఓషన్స్ సంస్థతో శుక్రవారం జరుగనున్న ఎంఒయు ఒప్పందం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలిం చారు. కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో పార్లె సంస్థ ఏర్పాటు చేయనున్న స్టాల్స్ ను ఆయన సందర్శించి పలు సూచనలు జారీ చేశారు. కన్వెన్షన్ లోపలి భాగంలోని వేదికను, సిటింగ్ ఏర్పాట్లను పరిశీలిం చారు. అవసరమైన ఏర్పాట్లు చేయా లని అధికారులను ఆదేశించారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసిన ఎంపీ జీవీఎల్

### - కేంద్ర ప్రాజెక్టుల ప్రారంభానికి విశాఖపట్నం రావాలని విజ్ఞప్తి



ఎంపీ(రాజ్యసభ) జీవీఎల్ నరసింహారావు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఆయన కార్యాల యంలో కలిశారు. అనేక ప్రతిష్టాత్మ కమైన జాతీయ అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థా పనలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం పర్యటనకు రావాల్సిందిగా అభ్యర్థించారు.

వార్త2లో

## డీజీపీ కార్యాలయం ముట్టడికి తెదేపా యత్నం..



**మంగళగిరి, (విజయభాను న్యూస్)** : కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబు పర్యటనకు వైకాపా శ్రేణులు అడ్డంకులు సృష్టించడం, అన్నా క్యాంటీన్‌ను ధ్వంసం చేసిన ఘటనలపై తెదేపా శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో డీజీపీ ఆఫీస్ ముట్టడికి కార్యకర్తలు, నేతలు వెళ్లారు. తెదేపా కేంద్ర కార్యాలయం నుంచి డీజీపీ ఆఫీస్ వరకు ర్యాలీ వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాన ద్వారం తోసుకుని లోనికి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో డీజీపీ కార్యాలయం ముందు తెదేపా నేతలు, కార్యకర్తలు బైఠాయించారు. పోలీసులు వారిని అక్కడి నుంచి తరలించేందుకు యత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.




# బీచ్ పరిశుభ్రత కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన జివిఎంసి కమిషనర్

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ బీచ్ పరిశుభ్రత కార్యక్రామం ఏర్పాటులలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆర్. కె. బీచ్ పరిసర ప్రాంతాలలోను, ఎ. యు. కన్వెన్షన్ హాలు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగర సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమంలో ఎటువంటి లోటు పాటులు లేకుండా ఏర్పాటుచేయాలని, సూచించిన ప్రతీ ప్రాంతంలో రిజిస్ట్రేషన్, అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను స్వయంగా అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వాలంటీర్లు ఉదయం 5.30 గంటల నుండి 8 గంటల వరకు వారికి కేటాయించే ప్రాంతంలో పాల్గొనే విధంగా ఆయా ప్రాంతాల పర్యవేక్షకులు పర్యవేక్షించాలని తెలిపారు. ఒక్క రోజు పరిశుభ్రత కార్యక్రమంతో భావితరాలకు భవిష్యత్తును సూచించే విధంగా అందరూ పాల్గొని విశాఖపట్నం ఖ్యాతిని పెంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజినీరు కృష్ణా రావు, కార్యనిర్వాహక ఇంజినీరు వెంకట రమణ, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# దేశ స్వాతంత్ర్య సమరాన్ని ఒక మగ్గం మార్చేసింది



ఇంతలా సాయం అందించలేదని సీఎం జగన్ తెలిపారు.

ఈ ప్రభుత్వం వచ్చాక నేతన్నల ఆదాయం మూడు రెట్లు పెరిగింది. ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం. చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా మార్కెటింగ్ చేస్తున్నాం. ఇవాళ 80, 546 మంది నేతన్నలకు రూ.193.31 కోట్లు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క చేనేత మాత్రమే కాదు.. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నాం. చంద్రబాబు పవర్‌లో ఉన్నప్పుడు ఒకే వర్గానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం చేసిన ప్రభుత్వం మాది. కేబినెట్‌లో 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే. మూడేళ్లలో నలుగురు బీసీలను రాజ్యసభకు పంపాం. శాసన మండలి సీట్లను బడుగు, బలహీన వర్గాలకే ఇచ్చాం. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేశామని సీఎం జగన్ తెలిపారు.

# మోర్చ చిన్నమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సోమరౌతు రత్నమ్మ కు మందుల ఖర్చుల ఆర్థిక సహాయం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): దక్షిణ నియోజకవర్గం పరిదిలో 30వార్డ్ రెల్లి వీధి ఏరియాలో నిరాశ్రాయురాలుగా నివసిస్తున్న 90సం''రాల పైబడిన సోమరౌతు రత్నమ్మ కి మందుల ఖర్చుల నిమిత్తం విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేతులమీదుగా మోర్చ చిన్నమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమ్మ జ్ఞాపకార్ధం మోర్చ సన్యాసి రావు తన సొంత సొమ్మును రూ,,2,000/- మరియు ఎమ్మెల్యే రూ.500/- మొత్తం రూ.2,500/- లు మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

ఇంతకు ముందు రత్నమ్మ హుకుంపేట లో నివసిస్తూ బ్రతుకు తెరువుకోసం రెల్లి వీధిలో నివసించే వారు వీరికి వైట్ రేషన్ కార్డు ఇప్పించి పెన్షన్ కూడా మంజూరు చేయించారు ఆరోగ్యం బాగోలేని సమయంలో హాస్పిటల్ లో జాయిన్ చేయించి మందుల కోసం మరియు గ్యాస్ కోసం మూడు దఫాలుగా సన్యాసి రావు ఆర్థిక సహాయం చేశారు.

# నేత్రదానంపై జిమ్సర్‌లో అవగాహన శిబిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలలో భాగంగా నేత్ర దానం పై ప్రజలలో అవగాహన కల్పించడానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) ఆస్పత్రి ఆధ్వర్యలో గురువారం

అవగాహన శిభిరాన్ని నిర్వహించారు. జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఐ.జ్యోతి పద్మజ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ నేత్ర దానం ద్వారా వ్యక్తులు మరణించిన తరువాత కూడా పరోక్షంగా జీవించినట్లేనని పేర్కొన్నారు. దేశంలో ఏటా 80 వేల మంది పాక్షికంగా దృష్టి లోపాలతో ఉన్నవారికి దృష్టి కల్పించవచ్చునన్నారు. కార్యక్రమంలో జిమ్సర్ ఆస్పత్రి మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ జి.రామాంజనేయులు, జిమ్సర్ సామాజిక వైద్య విభాగం అధిపతి డాక్టర్ నాగమణి,నేత్ర చికిత్స విభాగం అధిపతి డాక్టర్ వివిఎల్ నర్సింహరావు, ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ మెడికల్ డైరక్టర్ డాక్టర్ రోహిత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ కె.వి.సత్యనారాయణ మాట్లాడుతూ సమీప గ్రామాలలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కాగా గురువారం నాటి కార్యక్రమంలో దాదాపు 65 మంది నేత్రదానం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రతిజ్ఞ చేసారు.

# నేడు విశాఖ జిల్లాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన

11.13 గంటల వరకు ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ప్రభుత్వం, పార్లే ఫర్ ది ఓషన్స్ మధ్య అవగాహన ఒప్పందం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆ తర్వాత సిరిపురంలోని ఏయూ కాన్వొకేషన్ హాల్‌కు చేరుకుంటారు. 11.23 నుంచి 12.10 గంటల వరకు మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇచ్చిన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందిస్తారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం సీఎం జగన్ ప్రసంగిస్తారు. 12.40 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి 1.55 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

# వై.యస్.ఆర్ నేతన్న నేస్తం సాయం విడుదల

కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వి.సి హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన రూ. 4,08,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులుతో కలిసి లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో భీమిలి శాసన సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వంశీ కృష్ణ యాదవ్, నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత , జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ అధికారి మురళి కృష్ణ , ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రుషికొండ లో గీతం ఉచిత వైద్యశిబిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆధ్వర్యలో గురువారం స్థానిక రుషికొండ ప్రభుత్వ పాఠశాలలో గీతం ఉచిత దంత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత దంత వైద్య శిభిరంలో దాదాపు 180 మందికి విద్యార్థులు పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ నవీన్, డాక్టర్ ఎన్.మధు, డాక్టర్ పి.విద్యాభాను, డాక్టర్ వినిలా డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ కె.నికిల, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు, బిపి, సుగర్, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి కో ఆర్డినేటర్‌గా కె.ముత్యాల నాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**గ్రేటర్ విశాఖ 19వ వార్డ్ పెద్దజలరి పేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ కు పూలదండ వేసి పెద్ద జాలరి పేట పరిశాల ప్రాంతాల్లో తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పలు ప్రాంతాలు పర్యటన జరిగినది. ఈ పర్యటనలో భాగంగా ఆ ప్రాంత ప్రజల శానిటేషన్ విసియం ,మరియు పెన్షన్లు ,రేషన్ కార్డుల ,మత్స్యకార వృతి ,మరియు ఇతర విసియల పై వెలగపూడి గారిని అడగడం జరిగింది .పై అధికారి లతో మాట్లాడి సమస్యలను పరిష్కారమని తెలియ జేశారు .ప్రభుత్వ వేతిరేక విధానాల బాదుడే బాదుడు కరపత్రాన్ని ప్రతి ఇంటికి కార్యకర్తలు ద్వారా పంపిణీ జరిగినది . ఈ కార్యక్రమం లో వర్డ్ కార్పొరేటర్ నోల్లి నూకరత్నం మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి నాయకులు తెడ్డి రాజు ,మర్ని బాపిరాజు రాజు, వీ గురునాథ్ ,వడమధుల శ్రీను,చిరు, మరియు గ్రామ పెద్దలు తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

# ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి



**మధురవాడ** : మహా విశాఖ పరిధిలో ప్లాస్టిక్ నిషేధాన్ని సంపూర్ణంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని,ప్రజలు కూడా స్వచ్ఛందంగా ప్లాస్టిక్ విడనాడి సహకరించాలని జీవీఎంసీ జోన్-2 కమిషనర్ బొడ్డేపల్లి రాము కోరారు. జివిఎంసి 6వ వార్డు పరిధి మధురవాడ కార్ షెడ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం దగ్గరలో గల మాలతాంబ విద్యానికేతన్ లో గురువారం జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిషేధంవలన సత్ఫలితాలు వస్తున్నాయని,ఇప్పటికే ప్రజలు,వ్యాపారులు ప్రత్యామ్నాయాలపై పూర్తి దృష్టి సారించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.ఐ.ఎఫ్.ఎస్ విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్లాస్టిక్ నిర్మూలనకు ముఖ్య భూమిక పోషించాలని సూచించారు. పాలిథీన్ నిషేధాన్ని ప్రతి ఒక్కరు సహకరించాలని ప్లాస్టిక్ రహిత సమాజానికి అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు అధ్యక్షులు బొట్టఅప్పలరాజు, మాలతాంబ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పి.ఎం.రాజు,వైస్ ప్రిన్సిపాల్ ఎన్.గాయత్రి దేవి, సీ.వోలు.విజయలక్ష్మి,ఉమా, సచివాలయ సెక్రటరీలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసిన ఎంపీ జీవీఎల్

**- కేంద్ర ప్రాజెక్టుల ప్రారంభానికి విశాఖపట్నం రావాలని విజ్ఞప్తి**



న్యూఢిల్లీ : ఎంపీ(రాజ్యసభ) జీవీఎల్ నరసింహారావు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఆయన కార్యాల యంలో కలిశారు. అనేక ప్రతిష్టాత్మ కమైన జాతీయ అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థా పనలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం పర్యటనకు రావాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రధానికి జి.వీ.ఎల్ స్వయంగా అందచేసిన లేఖలో విశాఖపట్నంలో పూర్తికానున్న పలు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను ఎంపీ జీవీఎల్ నరసింహారావు ప్రస్తావించారు, మరియు ప్రధానికి వివరించారు. వీటిలో రూ.26,000 కోట్ల విశాఖపట్నం హెచ్.పీ.సీ.ఎల్ పెట్రోలియం రిఫైనరీ విస్తరణ మరియు ఆధునికీకరణ ప్రాజెక్ట్ మరియు ఐఐఎం విశాఖపట్నం యొక్క ఆధునిక, హరిత క్యాంపస్ మొదటి దశ, విశాఖపట్నంలో క్రూయిజ్ టెర్మినల్ మొదలైనవి ఉన్నాయి. విశాఖపట్నంలో ప్రధాన కార్యాల యంతో మంజూరైన సౌత్ కోస్ట్ రైల్ జోన్ యొక్క కొత్త కార్యాలయ సముదాయంతో సహా విశాఖపట్నంలో మంజూరైన అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయాలని ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అభ్యర్థించారుబీ సుమారు రూ.400 కోట్లతో విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఆధునీకరణ ప్రాజెక్ట్‌బీ రూ.385 కోట్ల వ్యయంతో 400 పడకల స్పెషాలిటీ ఈ ఎస్ ఐ హాస్పిటల్ (సుమారుగా) విశాఖపట్నంలో ఆధునిక మెగా ఫిషింగ్ హార్బర్ మొదలైనవి కూడా ఈ లేఖలో జి.వి.ఎల్ ప్రస్తావించారు.

అంతేకాకుండా, విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ మరియు ఇతర రక్షణ సంస్థలలో అనేక ప్రాజెక్టులు మరియు అభివృద్ధిని కూడా ప్రధానమంత్రి పర్యటనలో భాగంగా చేర్చవచ్చని లేఖలోఎంపీ జీవీఎల్ తెలిపారు. మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం పర్యటన కేంద్ర ప్రభుత్వ ప్రధాన అభివృద్ధి పథకాలపై విశాఖ మరియు రాష్ట్ర ప్రజల దృష్టి సారింప చేయడమే కాక మరియు ఈ ప్రాజెక్టులు కేవలం కేంద్ర ప్రభుత్వ చొరవతో మాత్రమే అని ప్రజలు అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుందని జీవీఎల్ ప్రధానికి తెలియచేశారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఎంపీ జీవీఎల్ శ్రీ వేంకటేశ్వరుని హస్తకళా విగ్రహాన్ని బహూకరించారు. ఈ లేఖ పై ప్రధాని స్పందిస్తూ వీలైనంత త్వరగా విశాఖ పర్యటనకు రావడానికి ప్రయత్నం చేస్తాననీ జీవీఎల్ కు తెలియచేశారు. దీనిపై జి వి ఎల్ ప్రధానికి ధన్యవాదాలు తెలియ చేసారు.

# వృధాగా చినరాచపల్లి రిజర్వాయర్ నీరు



వృధాగా పోతున్న నీరు

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం చినరాచపల్లి రిజర్వాయర్ గేట్లు మరమ్మత్తులకు గురికావడంతో సాగునీరు వృధాగా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ రిజర్వాయర్ కింద సుమారు 300 ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే రిజర్వాయర్ గేట్లు మరమ్మత్తులకు గురికావడంతో నీరు వృధాగా పోతుంది. ఫలితంగా వర్షాలకు రిజర్వాయర్‌లోకి చేరిన నీరు ఖాళీగా అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నీరు లేకపోవడంతో వరి నారుమడులు కూడా ఎండి పోతున్నాయని రైతులు అంటున్నారు. సాగునీరు వృధాగా పోతుం డటంతో దమ్ములు పట్టలేక పోయామని వారంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిజర్వా యర్ గేట్లకు మరమ్మత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# ఎంపీ బీద మస్తానరావుకి ఘన సత్కారం

భీమునిపట్నం (విజయభాను న్యూస్ )రాజ్యసభ సభ్యులు, బీఎమ్మార్ సంస్థల అధినేత బీద మస్తాన్ రావు ను బీచ్ రోడ్ లోని గంగడి పాలెం, గోవుపేట, చీపుళ్ళ పాలెం పరదేశమ్మ సహిత తొమ్మిది అమ్మ వార్ల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చేపలుప్పాడ మాజీ సర్పంచ్ కారి అప్పారావు మాట్లాడుతూ సునామీ, హూద్ హూద్ , కరోనా సమయంలో బీచ్ రోడ్ లోని 14 మత్స్యకార గ్రామాల ప్రజలకు మస్తాన్ రావు ఎంతో సహాయం చేసి ఆదుకున్నారనీ అన్నారు. పరదేశమ్మ నవ అమ్మ వార్ల గ్రూప్ ఆలయాల నిర్మాణానికి లక్షలాది రూపాయల నిధులను కూడా అందించారనీ చెప్పారు. తిమ్మాపురంలో రొయ్యల యాక్షన్ స్థాపించి ఎందరికో ఈ ప్రాంత యువతకు టెక్నీషియన్ లుగా ఉద్యోగులుగా వర్కర్లుగా ప్యాకింగ్ బాయ్స్ గా ఉపాధి కల్పించారనీ తెలిపారు. ఎంపి మస్తాన్ రావు మాట్లాడుతూ విశాఖ తో తనకు 30 ఏళ్ల అనుబంధం వుందనీ, బీసీల అభ్యున్నతికి ఎంపీగా తాను కృషి చేస్తాననీ చెప్పారు. ఇందులో భాగంగా బీచ్ రోడ్ గ్రామాల్లో తన రాజ్యసభ నిధులతో సామాజిక భవనాలు బస్ షెల్టర్లు వంటివి త్వరలోనే నిర్మిస్తాననీ హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో రొయ్యల హేచరీలు అధినేతలు పీ ఎస్ నాయుడు , గోల్డెన్ ప్రసాద్ , టెక్నీషియన్లు , వర్కర్లు, సిబ్బంది, శ్రీ పరదేశమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు వాసుపల్లి దాసు, ప్రధాన కార్యదర్శి చీపుళ్ళ గోపాలరావు, కోశాధికారి వాసుపల్లి గురువులు, మాజీ సర్పంచ్ గరికిన కింగ్, వాసు పల్లి హరి, గ్రామ పెద్దలు పు క్కెళ్ళ సుందర్రావు, వాసుపల్లి అర్రెన్న, ఉమ్మడి రాయుడు, సూరాడ కృష్ణ, సూరాడ భవాని, చీపుళ్ళ అప్పన్న, ఉమ్మడి ఎల్లాజీ వాసుపల్లి ఎల్లాజీ, వాసుపల్లి నర్సింగ రావు, రాగతి ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# దూరవిద్య డిగ్రీ పరీక్షల్లో మాస్ కాపీయింగ్

**- విద్యార్థుల నుంచి డబ్బులు వసూళ్లు - అధికారుల పర్యవేక్షణ శూన్యం**




పాడేరు అల్లూరి జిల్లా, విజయభాను : పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న అంబేద్కర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఉద్యోగుల తరుపున మరొకరిరు పరీక్షలు రాయిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి డబ్బులిస్తేనే చూసి రాయిస్తున్నారని లేదంటే ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి సంబంధిత జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంతో డిగ్రీ కళాశాల సిబ్బంది ఒక్కో విద్యార్థి నుంచి 2-3 వేలు వరకు వసూలు చేస్తూ మాస్ కాపీయింగ్ ను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది కొందరు విద్యార్థులు పరీక్ష హాల్లో లిగైడ్స్ టెస్ట్ బుక్స్ పుస్తకాలులి తీసుకు వెళ్లి యద్దేచ్ఛగా కాఫీ కొడుతున్నట్లు సమాచారం పరీక్ష కేంద్రానికి చుట్టూ పుస్తకాలు టెస్ట్ బుక్స్ కనిపించాయి. ఈ డిగ్రీ సెంటర్లో మాస్ కాపీయింగ్ ప్రోత్సహిస్తున్నట్లు తెలుసుకున్న విద్యార్థులు స్థానికులు కాకుండా పాడేరు ప్రభుత్వ డిగ్రీ సెంటర్ కు వేయించుకుని పరీక్షలు రాస్తున్నట్లు తెలిసింది.ఈ తతంగమంతా ఓపెన్ గా జరుగుతున్న సెంటర్లు వద్ద అధి కారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో కూడా ఈ సెంటర్ పై పలు విమర్శలు వచ్చిన పట్టించుకున్న దాఖలాలు లేవని విద్యార్థులు మండిపడుతున్నారు.డబ్బులు ఇచ్చిన విద్యార్థు లందరినీ ఒక గదిలో ఇవ్వని వారిని మరో చోట కూర్చోబెట్టి పరీక్షలు నిర్వహిస్తున్నారని పలువురు వ్యాఖ్యనిస్తున్నారు. ఇదేమిటని అడిగిన విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని పలువురు విద్యార్థులు చెబుతున్నారు ఇప్పటి కైనా ఈ సెంటర్ పై అధికారులు స్పందించి విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



# హెడ్ మాస్టర్ అంజినేయులు సేవలు అభినందనీయం

## చిట్టిమోజు అశాజ్యోతి వెల్లడి



పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం(266/2016) తలపెట్టిన ఒక నిరుపేద విశ్వబ్రాహ్మణ తన ఉన్నత చదువుకోసం సహాయం చేయ తల పెట్టగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళాబత్తుల శ్రీనివాసరావు అధ్యర్యంలో విశాఖపట్నం లో మింది గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టరు పి వి ఎస్ ఎస్ ఆంజనేయులు15వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమానికి చిట్టి మోజు ఆశాజ్యోతి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీ హాజరై ఆ విద్యార్థికి సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమె మాట్లడుతూ హెడ్ మాస్టర్ పివియస్ యస్ అంజినేయులు సేవలు అభినందనీయమనీ కొనియాడారు. అనంతరము ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్ర్యటరీ అశాజ్యోతిని రాష్ట్ర సంఘం తరపున దుశాలువాతో చిరు సత్కరించారు..

## ప్యూర్ ఈవీ ఆధ్వర్యంలో

# తమ ఫ్లాగ్షిప్ ఎలక్ట్రిక్ వెహికల్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) ప్యూర్ ఈవీ తమ మొదటి ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ ఈట్రస్ట్ 350 ని విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్యూర్ ఈవీ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రోహిత్ వదేరా మాట్లాడుతూ

మేక్ ఇన్ ఇండియా' చొరవతో ప్రేరణ పొందిన ఈ ఫ్లాగ్ షిప్ మోటార్ సైకిల్ ను మన దేశంలోనే పూర్తిగా డిజైన్ చేసి, అభివృద్ధి చేసి, తయారు చేశామన్నారు. వేగంగా అభివృద్ధి చెందు తున్న కంపెనీలు కూడా పెరుగుతున్న భారతీయ ఎలక్ట్రిక్ వెహికల్ ఈవీ రంగంలో తమ యొక్క తాజా సమర్పణ ద్వారా తమ పురోగతిని ప్రకటించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ సంస్థ భారతదేశం అంతటా ప్రధాన ఔట్లెట్లలో వాణిజ్య అమ్మకాలను ప్రారంభించిందని చెప్పారు.

# వైసీపీ దుర్మార్గ పాలనకు అంతిమ రోజులు

**- టీడీపీ మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ**



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) :కుప్పంలో అన్నా క్యాంటీన్ పై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ కార్యకర్తలు, నాయకులు దాడి చేయడం తగదని, వైసీపీ దుర్మార్గ పాలన కు అంతిమ రోజులు దగ్గర పడ్డాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్య నారాయణ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఏ నాయకుడైన గ్రామాల్లో పర్యటించి, ప్రజా సమస్యలపై శాంతియుత పోరాటం, నీలదీసే అధికారం ఉందన్నారు. కానీ రాష్ట్రంలో వైసీపీ నేతల దురాగతాలకు అడ్డు లేకుండా పోయిందన్నారు. వీరందరికీ అంతిమ రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ అరాచక పరిపాలన విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఇదంతా రాబోయే ఎన్నికల్లో ప్రజల గమ నించి ఈ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యంగా జీవించాలి

**- ఆహారపు అలవాట్లు ఆరోగ్య జీవనానికి మార్గం చూపుతాయి**

**- రెక్టార్ ఆచార్య కె.సమత**




ఏయూ (విజయభాను న్యూస్) : విద్యార్థులు ఆరోగ్యవంతంగా జీవనం సాగించాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. గురువారం ఏయూ అంతర్జాతీయ విద్యార్థుల వసతిగృహంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లు ఆరోగ్య జీవనానికి మార్గం చూపుతాయన్నారు. ప్రతీ విద్యార్థిని పోషకాహారం తీసుకుంటూ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి విశ్వవిద్యాలయం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోవిడ్ సమయంలో సైతం ఉచితంగా విదేశీ విద్యార్థులకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెడికవర్ ఆసుపత్రి వైద్యులు సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మదుమేహం, ఈసిజి, థైరాయిడ్, పిసిఓడి, స్త్రీల సమల్యాపై పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో...

చీఫ్ వార్డెన్ డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, వార్డెన్ డాక్టర్ రాజ మాణిక్యం, డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, మెడికవర్ ఆసుపత్రి డిఎంఓ డాక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ.. మనందరి బాధ్యత

**రాష్ట్ర బ్రాహ్మిణ్ కార్పొరేషన్ చైర్మన్ సీతరరాజు సుధాకర్**

**1000 గుడ్డ సంచులతో పాటు కూరగాయలు పంపిణీ ప్రారంభం**



ఏయూ (విజయభాను న్యూస్) :పర్యావరణ పరిరక్షణ..మన అందరి బాధ్యత అని..రాష్ట్ర బ్రాహ్మిణ్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ వ్యాఖ్యానించారు. పాత నగరంలో ఉన్న వివేకానంద సంస్థలో.. శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా భారీ స్థాయిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు చేపడుతున్నారు. రాష్ట్ర బ్రాహ్మిణ్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు, విశాఖ అన్నదాతలు మట్టపల్లి హనుమంతరావు, ప్రేమ సమాజం జగదీష్ తదితర పెద్దలు చేతులమీదుగా.. నిరుపేద కుటుంబాలకు, భక్తులకు..1000 గుడ్డ సంచులతో పాటు కూరగాయలు కూడా పంపిణీ. కార్యక్రమం ప్రారంభించారు.

ప్లాస్టిక్ తో మానవాళికి ముప్పు తప్పదని సీతంరాజు సుధాకర్ హెచ్చరించారు. ప్రతీ ఒక్కరూ గుడ్డ సంచులనే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న

# దివ్యాంగునికి ఆర్థిక సహాయం



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : అనారోగ్యంతో బాధ పడుతున్న దివ్యాంగునికి తోటి దివ్యాంగులు ఆర్థిక సహాయం చేశారు . గురువారం పూడిమడక శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేరుగు నూకరాజు ఆధ్వర్యంలో పూడిమడక పంచాయతీ కొండపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగుడు పుక్కల మంగరాజు ఇంటికి తోటి దివ్యాంగులు వెళ్లి 6500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మేరుగు నూకరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది దివ్యాంగులు అంగ వైకల్యంతోనే కాకుండా అనారోగ్యాలతో కూడా బాధపడుతున్నారని వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి ప్రతి దివ్యాంగునికి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వాడమోదుల తాతారావు, సూరాడ ఆనందరావు, పైల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ సీఐ పై ఆరోపణలు తగదు

# వైయస్సార్పీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్



అనంతగిరి (విజయభాను న్యూస్) : అరకులోయ సర్కిల్ ఇన్ స్పెక్టర్, జి.దేముడు బాబుపై అనవసర ఆరోపణలు తగదని అనంతగిరి వైఎస్ఆర్సీపి మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు ఆయన అరకులోయ సిఐగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శాంతిభద్రతలను కాపాడడంలో తనదైన శైలిలో ఎంతగానో చిత్ర శుద్ధితో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పై ఇటీవల కొందరు నిందలు వేయడం బాధాకరమన్నారు అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలో చాకచక్యంగా వ్యవహరించడంతో పాటు స్థానికులకు అండగా నిలుస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు గిరిజనుల మన ప్రాణాలను కాపాడుతున్న పోలీసులను ఇటువంటి వేధింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు.

## ల్యాండ్ పూలింగ్ కు భూములిచ్చిన రైతులకు

# ఇళ్ల పట్టాల పంపిణీ



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని ల్యాండ్ పూలింగ్ కు భూములిచ్చిన రైతులకు ఇళ్లపట్టాల పంపిణి కార్యక్రమం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తొమ్మిది గ్రామాలకు చెందిన రైతులు తమ భూములను ల్యాండ్ పూలింగ్ కు ఇవ్వడం వలన సుమారు 30 వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు పంపిణి చేసి, ఆ కుటుంబాలకు చెందిన లక్ష మందిని రోడ్డు న పడకుండా చేసిన ఘనత రైతులదేనన్నారు.అలాంటి రైతులకు కూడా మేలు చేయాలని ప్రభుత్వం తలపెట్టి అభివృద్ధి చేసిన భూమిని డి పట్టాదారునికి 900 గజాలు చొప్పున, ఆక్రమణదారునికి 450 గజాలు చొప్పున ఇళ్ల స్థలాలను పంపిణి చేయడం జరిగిందన్నారు. 50ఏళ్లుగా రైతులు భూములు సాగు చేసి నేడు ల్యాండ్ పూలింగ్ కు ఇవ్వడం పట్ల రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన చేతులు మీదుగా రైతులకు పట్టాలను పంపిణి చేసారు. అంతకు ముందు ల్యాండ్ పూలింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.డి. అనిత మాట్లాడుతూ మండలంలో సుమారు 1400 వందల ఎకరాల భూ సమీకరణకు తోడ్పడిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు స్థానిక నాయకులు భాగస్వామ్యం తో ఇంతటి బృహత్తర కార్యక్రమం పూర్తి చేయగలిగామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, వైస్ ఎంపీపీ శరగడం ఝాన్సీ లక్ష్మి రాము, సర్పంచ్ లు మోపాడ అప్పారావు, వడ్డాది అప్పలరాజు, కర్రి నర్సింగరావు,గొర్లి రాజేష్,ఇందలి వెంకట రమణ, మాటూరి దేముడు,పెచ్చెట్టి రమేష్ నాయుడు, తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంపీడీఓ రమేష్ నాయుడు, ఆర్ ఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఐఎన్ఎస్ కళింగ కేంద్రీయ విద్యాలయం కి స్వచ్ఛ విద్యాలయం అవార్డు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి బీచ్ రోడ్ లోని ఉన్న ఐఎన్ఎస్ కళింగ కేంద్రీయ విద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛ విద్యాలయం అవార్డు వచ్చిందనీ నిర్వాహకులు తెలిపారు. విశాఖ నగరం లోని అంబేద్కర్ మందిరంలో బుధవారం జరిగిన అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ మల్లికార్జున్ న ప్రిన్సిపల్ గోవిందా అవార్డుని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ అవార్డు అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందనీ చెప్పారు.

విజయభాను

## సంపాదకీయం

### ప్లాస్టిక్ జీవితం జీవితం

'హరిత వస్త్రాన్ని ధరించి శోభిల్లుచున్న నా పుడమి తల్లిపై నానా/రూప సహితమై కళావిహీనంగా మార్చుచున్నది/ హిమాద్రి మొదలు కుమారి వరకూ వనమూలికా సహిత/ ఆరోగ్యకారక జలధారలను చాప క్రింద నీరు వలే ప్రవేశించి తన దురాక్రమణతో/ కలుషితం చేయుచున్నది... ప్లాస్టిక్ భూతం' అంటాడో కవి. ప్రపంచవ్యాప్తంగా మానవాళి నిత్యజీవితంలో భాగంగా మారిన ప్లాస్టిక్... పర్యావరణానికి పెను సవాలుగా మారింది. ఒకసారి వాడి పారేసే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ వ్యర్థాలు కొండలా పేరుకు పోతున్నాయి. మనం నిత్యం పడేసే వ్యర్థాల్లో ప్లాస్టిక్ వాటా 10 శాతం. ప్లాస్టిక్ మోజులో పడి మానవాళి నష్టపోతోంది. దేశంలో ప్రతి రోజూ 25 వేల టన్నుల కంటే ఎక్కువగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం... భారత్‌లో ఏటా 56 లక్షల టన్నుల చెత్త పోగు పడుతోంది. గత పదేళ్లలో మనం ఉత్పత్తి చేసిన ప్లాస్టిక్ గత శతాబ్దమంతా వాడిన దానికంటే ఎక్కువ. ఇలా వాడి పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు నాశనం కాకుండా నిల్వ ఉండి, కాలుష్యానికి కారణమౌతున్నాయి.

ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థం. దీంతో అనేక వస్తువులు తయారు చేయవచ్చు. ఇవి అందంగాను, రంగురంగులతో వుండి అత్యంత చౌకగా వుండటంతో ప్లాస్టిక్ ప్రపంచ వ్యాప్తంగా బాగా ప్రచారంలోకి వచ్చింది. 'ధనస్వామ్యపు విలువలకు, దారిద్ర్యపు బతుకులకు- నాగుపాములా వెంట పడుతుంది, అధికారం, ధనం గవ్వలకు దాసోహమై, ప్లాస్టిక్ భూతం ప్రేమ పరుగులు తీస్తుంది' అంటూ నేడు ప్రపంచమంతా ప్లాస్టిక్ మాయలో పడిపోయిందని చెబుతాడో కవి. దీని వ్యర్థాల వల్ల మానవాళికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు. బెంగాల్‌కు చెందిన హీరా షేక్ అనే మహిళ గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. అది క్రమేపీ పెరుగుతూ తీవ్రం కావడంతో స్థానిక ఆస్పత్రికి వెళ్లింది. డాక్టర్లు ఆ మహిళకు స్కానింగ్ చేయగా, రిపోర్ట్స్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఆమె పొట్టలో నుంచి 100 గ్రాముల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఇదొక తాజా ఉదాహరణ మాత్రమే. సముద్రాల్లోని జలచరాలు ప్లాస్టిక్ తినడం ద్వారా అసంఖ్యాకంగా చని పోతున్నాయి. పెంపుడు జంతువులను సైతం ప్లాస్టిక్ భూతం వదల్లేదు. ప్రపంచవ్యాప్తంగా 50 శాతం పాస్టిక్ ఉత్పత్తులు ఒకసారి వాడి పారేయదగ్గవే. ఈ తరహా ప్లాస్టిక్ పర్యావరణానికి హాని కారకమవుతోంది. వీటిని నిషేధించకపోతే 2050 నాటికి భూగోళంపై జీవజాతులకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఐక్యరాజ్యసమితి అయిదేళ్లుగా హెచ్చరిస్తోంది. ఇప్పటికే కెన్యా ఇలాంటి ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తోంది. థాయ్ లాండ్, రువాండా తదితర దేశాలు అదే బాటన సాగుతున్నాయి. ఈ క్రమంలో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్‌ను జులై 1 నుంచి భారత ప్రభుత్వం నిషేధించింది.

శాసనాలు, ప్రకటనలతో మాత్రమే మార్పు రాదు. వీటిని అమలు చేయాలంటే సవివరమైన, వాస్తవికమైన, ఆచరించదగిన ప్రణాళికలు కావాలి. 2022 కల్లా ప్లాస్టిక్ వాడకాన్ని అంతమొందిస్తామని ప్రధానమంత్రి మోడీ 2018లో ప్రకటించారు. ఈ ప్రకటన నాటకీయమైనదే తప్ప లక్ష్య సాధనకు ఆలోచించి చేసింది కాదని తేటతెల్లం అవుతోంది. ప్రకటనలకే పరిమితం కాకుండా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ముందుగా హానికరమైన ప్లాస్టిక్ ఉత్పత్తులను పరిశ్రమల వద్దే నిలువరించాలి. అలా కాకుండా విచ్చలవిడిగా ప్రజల మీదికి వదిలేసి... మీరు వాడ కండని చెప్పటం సమంజసం కాదు. అదే సమయంలో ప్రజలు కూడా ఈ ప్లాస్టిక్ జీవితం నుంచి బయట పడేందుకు పూనిక తీసుకోవాలి. 250 గ్రాములుండే సెల్‌ఫోన్‌ను జేబులో పెట్టుకు మోస్తున్నాం. సుమారు 30 గ్రాముల లోపే వుండే గుడ్డ సంచిని ఎందుకు మోయలేకపోతున్నాం. ఇంటి నుంచే పేపర్ సంచి గాని, గుడ్డ సంచి గాని, జనపనార సంచి గాని తీసుకెళ్లాలి. ప్లాస్టిక్ గ్లాసులకు బదులు స్టీలు, గాజు గ్లాసులు, ప్లాస్టిక్ విస్తర్లకు బదులు ఆకులతో చేసిన విస్తర్లు, ఫ్లెక్సీలకు బదులు గుడ్డతో చేసిన బ్యానర్లను వాడొచ్చు. పాఠశాల నుంచి ప్రధాని వరకు ప్లాస్టిక్ లేని జీవితం కోసం కృషి చేయాలి. అప్పుడే భూగోళాన్ని పర్యావరణ హితంగా మార్చగల్గుతాం. ప్లాస్టిక్ లేని భూమిని తయారు చేసుకుందాం. రేపటి తరాల భవిష్యత్తుకు బాటలు వేద్దాం. ప్లాస్టిక్ సంచులకు 'నో' చెబుదాం.

# నేటి బీచ్ శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆగస్టు 26వ తేదీన విశాఖ నగరంలో సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. గురువారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, వెలగపూడి రామ కృష్ణ బాబు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, పశ్చిమ, ఉత్తర నియోజక వర్గ సమన్వయ కర్తలు ఆనందబాబు, కె కె రాజు, కో-ఆప్షన్ సభ్యులు, కార్పొరేటర్లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నేడు నిర్వహించే విశాఖ సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమానికి అందరి సహకారం అవసరమని విశాఖ సముద్ర తీరం మనందరిదని, దానిని కలుషితం కాకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనదే అన్నారు. మంచి పర్యావరణాన్ని భావి తరాల వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేదిద్దామని తెలిపారు. విశాఖ కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి వరకు 28 కి. మీ. ల పొడువున బీచ్ పరిశుభ్రత కార్యక్రమం 40 ప్రాంతాలలో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేయుచున్నారని తెలిపారు. ఈ మెగా బీచ్ క్లీనింగ్ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వం, న్యూయార్క్ ఎన్జీఓ సంస్థ "పార్లే ఫర్ ది ఓషన్"

సంయుక్తంగా జివిఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాయని మేయర్ తెలిపారు. ఈ సంస్థ ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేసే వస్తువులు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని, తద్వారా ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని తెలిపారు. అనంతరం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ గత రెండు నెలలుగా మేయర్, కమిషనర్ ప్లాస్టిక్ నిషేధంపై చేస్తున్న కృషికి అభినందలు తెలిపారు, తన నియోజక వర్గ పరిధిలో ఉన్న ఒక్కొక్క ప్రాంతానికి ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సముద్ర జలాలు కలుషితం వలన జలజీవ రాశులకు హానికరమని తెలిపారు.

శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ గత రెండు నెలలు నుండి మేయర్, కమిషనర్ సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిత పై ఎంతో కృషి చేస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని, మేము కూడా అందరికీ తెలియపరుస్తున్నామని తెలిపారు. అనంతరం అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం వలన నగర ఖ్యాతి పెంచుకోగలుగుతున్నమన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జరగబోయే సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమం అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా మనం భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీఓలు, కాలేజీలు, ప్రభుత్వ సంస్థలు, స్టేక్ హోల్డర్స్ అందరూ పాల్గొని సముద్ర ప్రాంతంలో వ్యర్థాలను వెలికి తీసి మన పర్యావరణాన్ని పరిరక్షించడానికి భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. మన భారతదేశంలో ప్లాస్టిక్ ను సేకరించి 3 కాన్సెప్ట్ మనం ఉపయోగిస్తున్నామన్నారు. కానీ అమెరికాకు చెందిన "పార్లే ఫర్ ది ఓషన్" అనే ఎన్జీవో సంస్థ వారు AIR ( Avoid Intercept Redisgn) కాన్సెప్ట్ ను ఈ కార్యక్రమంలో చేపట్టనున్నారు. సముద్రం నుండి ఆక్సిజన్ 60 శాతం మనకి అందుతుందన్నారు. అందువలన సముద్రంలో వ్యర్థాలను వెలికి తీసినట్లైతే, మానవ మునుగడకు, జలజీవులకు మంచి వాతావరణం చేకూర్చగలమన్నారు. భారతదేశంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే అమెరికా ఎన్జీఓ సంస్థ పార్లే ఫర్ ది ఓషన్ మన విశాఖ నగరంలో పరిశ్రమను నెలకొల్పనున్నారు. మన విశాఖ నగరంలో చేపట్టిన ప్లాస్టిక్ నిషేధానికి చేయూతను అందిస్తూ, కేంద్ర ప్రభుత్వం వారు కూడా సముద్ర తీర ప్రాంతంలో వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా విశాఖ నగరంలో కిక్ స్టార్ట్ కార్యక్రమంగా నేడు

చేపట్టబోతున్నామన్నారు. ఈ సముద్ర ప్రాంత పరిశుభ్రత కార్యక్రమంలో ప్రస్తుతానికి ఇజ్రాయిల్ లో 16 వేల మందితో ఈ కార్యక్రమం చేపట్టి రికార్డును నెలకొల్పిందన్నారు. ఆ రికార్డును అధిగమించేందుకు విశాఖ నగరంలో 25వేల మందితో 40 ప్రాంతాల్లో 28 కిలోమీటర్ల మేర కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విశాఖ నగరం, వండర్ బుక్, లిమ్కా బుక్, గిన్నిస్ బుక్, వరల్డ్ రికార్డు ను సాధించే ప్రయత్నం జివిఎంసి చేస్తుందన్నారు.

ప్రతి 500 మీటర్ల కి ఒక పరిశుభ్రత ప్రాంతాన్ని సూచించడం అయినది అన్నారు. నగరంలో చాలా పరిశ్రమలు, పలు సంస్థలు బీచ్ తీరంలో కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావడం ఆదర్శనీయమన్నారు.

సూచించిన ప్రతి ప్రాంతంలో వ్యర్థాల సేకరణకు కావలసిన గ్లౌజులు, టీ షర్టు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే కాకుండా, సేకరించిన వ్యర్థాలను అక్కడ ఏర్పాటు చేసిన వేయింగ్ మిషన్ ద్వారా తూకం వేసి, వాటిని వేరు చేసేందుకు నగరంలో ఉన్న ఎమ్మెస్ ఎఫ్ లకు పంపించి , వచ్చిన వ్యర్థాలను రీసైక్లింగ్ చేయుటకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా కూడా ప్లాస్టిక్ తో కూడిన ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగులు

ప్రదర్శించరాదన్నారు. క్లాత్ బ్యానర్లే వినియోగించాలని కమిషనర్ అందర్నీ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అందరూ పాల్గొని విశాఖ నగర ఖ్యాతికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి కోరారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కవి సమయం

### యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసలుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరీ చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం :శ్రావణ ; తిథి : చతుర్ధశి ఉ.11.39
ఆశ్రేష రా. 7.01 ఉ.వ. 6.46ల 8.31

శుక్రవారం
26-8-2022

a **మేషం** : సమయానికి నిద్ర, భోజనం ఉండదు. ఉద్యో గులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. b **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. c **మిధునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఆరోగ్యం బాగుండును. d **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్ట లేకపోతారు. మీ ప్రత్యర్థుల విషయంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. e **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుంబీకులు మీ అభిప్రాయాలతో ఏకీభవిస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయలు, చిరు వ్యాపా రులకు పురోభివృద్ధి. f **కన్య** : బంధుమిత్రులను కలుసుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనస్సుకు ఆనందం కల్గించే పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా లాభం. ప్రియతముల వైఖరిలో మార్పు, ఆనందం కలుగుతుంది. g **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభిం చినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. h **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులుతుంటాయి. i **ధనుస్సు** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవసరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. j **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్య మైన నిర్ణయాలు తీసు కుంటారు. ప్రముఖ వ్యక్తులను కలుసుకుంటారు. మీ ప్రతి భకు గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగి స్తుంది. మిత్రులను కలుసుకుంటారు. సోదరీ, సోదరులతో ఏకీభవించలేరు. ఉద్యో గస్తులు అధికారులతో సంభాషించునప్పుడు మెళుకువ అవసరం. k **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణిస్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. దూర ప్రయాణాలు, పుణ్యక్షేత్రాల సందర్శ నలకు పథకాలు రూపొందిస్తారు. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచటం క్షేమదాయకం. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. L **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా, పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సహకారం లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. రుణయత్నాల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కుంటారు.

## సంకీర్తన

# అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!



భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్య స్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం 'కోటంక' గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్ప రూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

# శివలింగారాధన ఫలితం!

పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్పటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివ లింగాలను ఆరాధించడం వలన, పుణ్య రాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపా లను పూజించవలసి వుంటుంది. సాధా రణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వ ర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.'పటిక బెల్లం'తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు 'కపిల గోవు' పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.



# టీడీపీకి రూ.5 లక్షల విరాళం

**- నారా లోకేష్ కు అందజేసిన పైలా ప్రసాదరావు**



దేవరాపల్లి, (విజయభాను న్యూస్): మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు తెలుగుదేశం పార్టీకి రూ.5 లక్షల రూపాయలను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు అందజేశారు. జూన్ లో అనకాపల్లిలో జరిగిన మాడుగుల నియోజకవర్గ సమీక్ష సమావేశంలో పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో పైలా ప్రసాదరావు తెలుగు దేశం పార్టీకి రూ.25 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. నెల వారీ ఓ లక్ష రూపాయలు వంతున వచ్చే ఎన్నికల వరకూ ఈ రూ.25 లక్షల రూపాయల పార్టీ అభివృద్ధి కోసం తన వంతు విరాళాన్ని అందిస్తానని ప్రకటించారు. ఈ మేరకు మొదటి విడతగా రూ. 5 లక్షల రూపాయలను నారా లోకేష్ ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు పార్టీకి, మాడుగుల నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న సేవలకు నారా లోకేష్ అభినందనలు తెలియజేస్తూ ప్రశంసించారు.. కష్టపడేవారిని,నిజాయితీగా పనిచేసేవారిని పార్టీ తప్పక గుర్తిస్తుందని అన్నారు. పైలా ప్రసాదరావు మాట్లాడుతూ కార్యకర్తలకు భీమా, వైద్య సేవలు తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించే ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు.

తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనకు అండదండలు అందిస్తూ ప్రోత్సాహం అందిస్తున్న రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలతో పాటు మాడుగుల నియోజకవర్గ నేతలకు, కార్యకర్తలకు పైలా కృతజ్ఞతలు తెలిపారు.

# 27న గ్లోబల్ వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో యునిఏక్స్ పర్ట్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 27వతేదీన వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు యూని ఎక్స్పర్ట్స్ వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ అనిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ రావాడ నాయుడుతో కలిసి బ్రోచర్ను ఆవిష్కరించారు. అనంతరం అనిత మాట్లాడుతూ విదేశాలలో విద్య అభ్యసించాలనే విద్యార్థులు 27వతేదీన పర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ వైజాగ్ యుని యక్స్ పర్ట్స్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్చువల్ ఎడ్యుకేషన్ పెయిర్ కార్యక్రమంలో విదేశాలకు చెందిన 55కు పైగా, విశ్వవిద్యాలయాలు పాల్గొంటున్నాయి. విద్యార్థులు నేరుగా విశ్వవిద్యాలయాల వారిని కలిసి అడ్మిషన్ పొందే విధానం, స్కాలర్షిప్ విధానం గురించి తెలుసుకుని స్పాట్ అడ్మిషన్ పొందే అవకాశం కలదు. వర్చువల్ ఎడ్యుకేషన్ ఫెయిర్లో పాల్గొనే విద్యార్థులు ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవరసరం లేదు. మరిన్ని వివరాల కోసం 7785 968968 నెంబర్కు సంప్రదించగలరు.

# బూరుగ గ్రామంలో గిరిజనులు విన్నూత నిరసన



అన్నం తినే కంచాలు పట్టుకొని ధర్నా చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

అనంతగిరి (విజయభాను న్యూస్) : గత సంవత్సరం నుండి ఉపాధి హామీ బకాయిలు చెల్లించండి. ఆర్ ఓ ఎఫ్ ఆర్, పట్టాలకు రైతు భరోసా ఇప్పించాలని కోరుతూ. అన్నం తినే కంచాలు చేతపట్టి. భిక్షాటన చేస్తూ.ధర్నా నిర్వహించడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ బూరుగ. చిన కోనేల, ఆదివాసీ గిరిజనులు 50 మంది గత సంవత్సరం ఉపాధి హామీ పథకంలో పొలాలు చదును. రాతి కట్లు నిమిత్తం పని చేస్తే నేటికి కూడా ఉపాధి హామీ బిల్లులు అందలేదని ఆదివాసీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు కొనపర్తి సింహాచలం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రొంపల్లి పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గత 2021 సంవత్సరం లో ఉపాధి హామీ పని 50 మంది పని చేస్తే సంవత్సరాలు గడుస్తున్నా మా కూలీ డబ్బులు ఇవ్వడం లేదు. ఉపాధి పని డబ్బులు అందలేదని మా గ్రామాల్లో 20 మంది వరకు ఇతర జిల్లాలకు వలసలు పోతే అక్కడ అనారోగ్యం గురవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అర్ధాకలితో బతుకుతున్నాము. ఇప్పటికైనా మాకు కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతున్నాము.

2008 సంవత్సరంలో 15 మందికి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలిచ్చారు కానీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం మాత్రం ఒక అందడం లేదు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా మా సమస్య పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా మా సమస్య పరిష్కారం చేయాలని కాళీ కంచాల తో ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి బూరుగ వీరయ్య. కొ నపర్తి సింహాచలం బూరి గా పెంటయ్య సోము ల క న్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం లో రెవిన్యూ సేవల పట్ల కలెక్టర్ అసంతృప్తి

**మూడు నెలలుగా ఒక్క మ్యుటేషన్ జరగని సచివాలయం విఆర్ఒకు షోకాజ్ నోటీసు**



అల్లూరిజిల్లా. విజయభాను.పాడేరు : దుంబ్రిగుడ మండలం కొర్ర సచివాలయంలో అందిస్తున్న రెవిన్యూ సేవలు సరిగా అందించటం లేదని కలెక్టర్ సుమిత్ కుమార్ అసంతృప్తి వ్యక్త పరిచారు. సచివాలయం నుండి గత మూడు నెలలుగా ఒక్క మ్యుటేషన్ కుడా నిర్వహించకపోవటం పట్ల అసహనం వ్యక్తపరిచిన కలెక్టర్ సంబంధిత విఆర్ఒ కు షోకాజ్ నోటీసు జారీ చేసారు. గురువారం కలెక్టర్ దుంబ్రిగుడ మండలంలోని కొర్ర సచివాలయాన్ని ఆక్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న నూతన సచివాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ మరో రెండు నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేసి అద్దె భవనం నుండి సచివాలయంకు తరలించాలని కాంట్రాక్టర్ ను, సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ పరిధిలో అనేక మందికి రేషన్ కార్డులు లేకపోవటాన్ని తెలుసుకున్న కలెక్టర్ అందుకు మ్యుటేషన్లు జరగపోవటమే కారణమని గుర్తించారు. ఈ నేపథ్యంలో విఆర్ఒకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా కార్యాలయ సమయంలో కార్యాలయంలోనే ఉండాలని, కార్యాలయ పని మీద బయటకు వెళ్తే తప్పనిసరిగా మూవ్మెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సచివాలయంలోని మహిళా పోలీసులు అంగన్వాడి కేంద్రాలను తరచూ సందర్శించి పిల్లల పెరుగుదలను సంబంధిత యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పంచాయతి కార్యదర్శి తరచూ పాటశాలలు, అంగన్వాడి కేంద్రాలు సందర్శించి నివేదికలు సమర్పించాలన్నారు. అదేవిధంగా నాడు-నేడు కింద చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలన్నారు.ఈ పర్యటనలో దుంబ్రిగుడ సర్పంచ్, ఇఒఆర్డి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల ప్రజాధనంతో పార్లే సంస్థకు ప్రచారం

- చెత్త ను రీసైక్లింగ్ చేయకుండా కాపులుప్పాడలో పడేసేందుకు ఇంత హడావుడా
- బీచ్ రోడ్ లో చెత్త తో పాటు కబ్జాలు ఆక్రమణలు తొలగించండి
- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్





విశాఖపట్నం(విజయభాను న్యూస్): నగర ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నుల డబ్బుతో పార్లే సంస్థకు ప్రచారం చేయడం సిగ్గుచేటని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మండిపడ్డారు. బీచ్ క్లీన్ బాధ్యతలు పార్లే సంస్థకు అప్పగించడానికి ఒప్పందం చేసుకుంటూ కోట్ల రూపాయలు వెచ్చించి బీచ్ క్లీన్ చేసి ఇవ్వడం విడ్డురంగా ఉందన్నారు. బీచ్ లోని ఆక్రమణలు తొలిగించాలని కోరుతూ గురువారం జీవీఎంసీ మేయర్, కమిషనర్ కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ బీచ్ క్లీన్ మెగా డ్రైవ్ పేరుతో విశాఖ నగరంలోని ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు ఉన్న బీచ్ రోడ్ లో చెత్తను వ్యర్థాలను తొలగించెందుకు 25 వేల మందితో భారీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమే కానీ, దాని కంటే ముందు అసలు బీచ్ అనేది ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ తీరంలో పెద్ద ఎత్తున కోస్తా నియంత్రణ మండలి ( సీ ఆర్ జడ్ ) ఉల్లంఘనలు జరిగాయన్నారు. గతంలో సీఆర్జెడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకున్నారన్నారు. అయితే ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు గానీ అప్పట్లో కూల్చివేసిన వన్నీ తిరిగి వెలిశాయని చెప్పారు. వాటికి అనుబంధం గా కొత్త కొత్తవి వచ్చి చేరాయి. గతంలో ఏ ప్రభుత్వం లోనూ ఎన్నడూ లేని విధంగా సముద్రంలోకి ఇసుకతిన్నెలపై కి వెళ్లి కాంక్రీట్ తో పెన్షింగ్ లు వేస్తున్నారన్నారు. రెవెన్యూ, వుడా,మున్సిపల్ అధికారులు పరోక్షంగా ఈ కబ్జాదారులకు సహకరిస్తున్నారన్నారని ఆరోపించారు. అసలు బీచ్ లో వ్యరథాలు అనేవి ఉంటే వాటిని శుభ్రం చేయవచ్చు. అదే కబ్జాకు గురైతే చేయటానికి ఏమీ ఉండదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రిని ఆహ్వానించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టే ముందు బీచ్ ఆక్రమణలపై దృష్టిసారించాలన్నారు. వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలన్నారు.

విశాఖ నగరం లో భాగమైన జోడుగుళ్ల పాలెం, సాగర్ నగర్, రాడిసన్ హోటల్ ప్రాంతం, రిషి కొండ ప్రాంతం, కాపులుప్పాడ భీమిలి తీరాల్లో పెద్ద ఎత్తున కబ్జాలకు ఆక్రమణలకు గురైందని తెలిపారు.

కోస్తా నియంత్రణ మండలి ఉల్లంఘనల భారీగా జరిగాయయని, ప్రభుత్వం వీటిపై దృష్టి సారించకుండా కేవలం ప్రచారం కోసం అవార్డు ల కోసం ఉత్తుత్తి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం చివరికి అపహాస్యంగా మిగిలిపోతుందన్నారు. మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలోని సముద్ర తీర ప్రాంతాల కబ్జాలపై

చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. బీచ్ ను కాంక్రీట్ జంగిల్ గా మార్చడం హోటళ్లు షాపులు వంటి వాటికి అనుమతి ఇవ్వడం వల్ల అవి సాంఘిక కార్యక్రమాలకు, నైట్ పార్టీ లకు, గంజాయి సరఫరా కు వేదికలుగా మారుతున్నాయన్నారు. వీటిని తొలగించి గతంలో మాదిరిగా తీర రక్షణ కోసం షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బీచ్ లో అక్రమ నిర్మాణాల వల్ల జీవీఎంసీ ఏటా కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతోందన్నారు. దీంతోపాటు పార్లే ఆ ప్రైవేట్ సంస్థ కోసం జిల్లా లోని ఐఏఎస్లు, మంత్రులు వారం రోజులుగా పనిచేస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు.

ప్రైవేటు సంస్థ ప్రచారం కోసం పని చేయడం మాని ప్రభుత్వ విధులు నిర్వర్తించాల్సిన గా విజ్ఞప్తి చేశారు. పార్లే సంస్థకు ఇప్పటివరకు విశాఖలో ఎక్కడ రీసైక్లింగ్ యూనిట్లు లేవు. రేపు బీచ్ లోని 40 పాయింట్లో సేకరించే చెత్త ను తిరిగి కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారన్నారు. దీని వల్ల ఇంత పెద్ద ఎత్తున చేసే కార్యక్రమం ఫలితాలు కనిపించవన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ధనం కోట్ల రూపాయల ను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేస్తున్నారన్నారు.

వీటిపై దృష్టి సారించి జరిగిన లోపాలను సరిదిద్దాల్సినదిగా విజ్ఞప్తి చేశారు

# పెండింగ్ అక్రిడేషన్లు తక్షణమే జారీ చేయాలి

**- ఐ అండ్ పీఆర్ అధికారుల వివక్ష ,వేధింపులు తగదు**

**- జిల్లా కలెక్టర్ కు లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ వినతి**



**విశాఖపట్నం (విజయభాను న్యూస్)** : నిబంధనలకు లోబడి స్థానికపత్రికలను నిర్వహిస్తున్నప్పటికీ వాటికి అక్రిడేషన్ల జారీలో అన్యాయం జరుగుతుందని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ ఎన్ ఏ)ప్రతినిధి బృందం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు . గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. స్థానిక దినపత్రికలు, పిరియాడికల్స్ లో పని చేస్తున్న జర్నలిస్టులు అక్రిడేషన్ల కోసం దరఖాస్తులు చేసుకొని రెండేళ్లయినా ఇప్పటి వరకు చాలా మందికి జారీ చేయలేదని కలెక్టర్ కు తెలిపారు. కొన్ని డైలీ దినపత్రికలకు నిబంధనల ప్రకారం20 అక్రిడేషన్లు రావాల్సి ఉండగా పదిలోపే పరిమితం చేసారని ,పీరియాడికల్స్ రెండు రావాల్సి ఉండగా ఒకటికే పరిమితం చేశారని తెలిపారు . చాలా పత్రికలకు ఆ మాత్రం కూడా ఇంతవరకు ఇవ్వకుండా వివక్ష చూపుతూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆయనకు ఫిర్యాదు చేశారు. దరఖాస్తులను మాయం చేయటం, కొన్ని దరఖాస్తులను స్వీకరించకపోవడం, అక్రిడేషన్ల జారీలో తీవ్ర జాప్యం పాటిస్తున్నారని ఆయనకుతెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖలో అవినీతి ఆరోపణలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

తప్పుడు సమాచారాన్ని పై అధికారులకు అందజేస్తూ అక్రిడేషన్ల జారీకి అడ్డుపడుతున్నారని తెలిపారు .దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో ఫోన్ లో

మాట్లాడారు. నాలుగు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని ,కొందరికి ఇచ్చి కొందరకు నిరాకరించారనే ఆరోపణలు రాకూడదని ఆదేశించారు. అక్రిడేషన్ లకు సంబంధించిన సమాచారాన్ని రాతపూర్వకంగా జర్నలిస్టులకు అందజేయాలని తెలిపారు . అదేవిధంగా అధికార పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో హామీ మేరకు జర్నలిస్టులకు 300 గజాల ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ జీవో 142 సవరణ , కరోనాతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 5 లక్షల పరిహారం, అక్రిడేషన్ల జారీకి జీఎస్టీ నిబంధన రద్దు ,కమిటీలలో జర్నలిస్టు సంఘాలకు ప్రాధాన్యత తదితర జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన మరో వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి పంపే నిమిత్తం కలెక్టర్ అందజేశారు. దీన్ని ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్లను కలిసిన లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందంలో అధ్యక్షుడు పి . సత్యనారాయణ, కార్యదర్శి ధవళేశ్వరపు రవికుమార్, ప్రతినిధులు నిట్టల శ్రీనివాస్,బి నారాయణరావు, బి శివప్రసాద్, హరనాథ్, మహేష్ , అర్.అబ్బాస్ , చక్రవర్తి ,బి ఎ. నాయుడు , ఎస్. సన్యాసిరావు, శివకుమార్ రెడ్డి,ఎం.శ్రీహరి తదితరులున్నారు,

### రాష్ట్రప్రభుత్వం అక్రమంగా లాగేసుకున్న

# 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచ్‌ల ఖాతాల్లోకి జమ చేయాలి

### టోకురు సర్పంచ్, మొసియా, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు



ర్యాలీగా వెళ్లి ధర్నా చేస్తున్న సర్పంచ్ లు

అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి.. రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తీసేసు కున్న 14-15 ఆర్థిక సంఘం నిధులు తిరిగి గ్రామ పంచాయతీకి జమ చేయాలని డిమాండ్ చేస్తూ అనంతగిరి సర్పంచ్ లు నిరసన తెలిపారు గురువారం అనంతగిరి లో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి ముందు ర్యాలీగా వెళ్లి మండల పరిషత్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా టోకురు సర్పంచ్ కిల్లో మోస్య, బోర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, మాట్లాడుతూ ఇప్పటికే రెండు దఫాలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా లాగేసుకున్నారు సర్పంచ్ ల ఖాతాలకే జమ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి సీసీ చార్జీ పేరుతో వన్ టైమ్ సెటిల్ మెంట్ పేరుతో 379 కోట్ల రూపాయలు దారి మళ్లించిందని ఆవేదన వ్యక్తం చేశారు కనీసం శానిటేషన్ చేయడానికి బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా డబ్బులు లేవని ఆయన ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్రమంగా తీసుకున్న 14-15 ఆర్థిక సంఘం నిధులు తిరిగి గ్రామ పంచాయతీకి జమ చేయాలని డిమాండ్ చేశారు అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు వీరికి మద్దతుగా నిలిచారు, ఈకార్యక్రమంలో అనంతగిరి, ఎన్ ఆర్ పురం, చిలకలగెడ్డ, కొండిభ, వేంగడ, ఎగువ శోభ, వాలసి, పెద్ద కోట, సర్పంచ్ లు పాల్గొన్నారు.



# వైసీపీకీ కౌంట్ డౌన్ ప్రారంభమైంది

### పరవాడ రాస్తారోకోలో టీడీపీ ఇంఛార్జి బండారు



పరవాడ (విజయభాను న్యూస్) : కుప్పంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం చేయడానికి వెళ్ళితే మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద దాడి జరిగిన సందర్భంగాపరవాడ వెన్నెలపాలెం జంక్షన్ లో గురువారం బండారు అప్పలనాయుడు ఆధ్వర్యంలో రాస్తా రోకో జరిగింది. ఈ సందర్భంగా బండారు అప్పలనాయుడు మాట్లడుతూ వైసీపీ వారు రౌడీలుగా తయారు అయ్యారుఅని ,ప్రజాస్వామ్యములో ఉన్నామా, రాచరికం లో ఉన్నామా అని ప్రశ్నించారు.

ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం .సీఎం డౌన్ డౌన్ అని ధర్నా చేయడం జరిగింది .మాజీ సిఎం నారాచంద్రబాబునాయుడు పేరు చెప్తే జగన్ కు ప్యాంట్లు తడిచిపోతున్నాయి అని ఎద్దేవా చేసారు. ప్రజావ్యతిరేకతను తట్టుకోలేక వైసిపి ఈ తరహ ఘటనలుకు పాల్పాడటము సరికాదు అన్నారు.

ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం నాయకులు మాసవరపు అప్పల నాయుడు, అట్టసన్యాసి అప్పారావు ,వియ్యపు చిన్నా, గొర్లి కనకారావు,బొండా సన్ని దేముడు, ఇందల కొండలరావు ,బొండ తాతరావ్,రధాల సన్యాసిరావు గొర్లె వాసు, పైల చినఅక్కునాయుడు శ్రీరాం మూర్తి జానపల రాము, పైల బుజ్జి,లోకి రెడ్డి అభి, జాజుల చిన్నారావు, పైల సన్యాసి నాయుడు, కోటి, బాలు, పూర్ణ, వెంకట్రావు, అప్పలనాయుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర దానంపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ (విజయభాను న్యూస్) : జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ, బాదం బాలకృష్ణ 'ఐ' బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రచురించిన నేత్రదాన అవగాహనా బోర్డులు, పోస్టర్లు, ప్రతిజ్ఞా పత్రాలను కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ కొన్ని వేల మంది కార్నియల్ అంధులు కంటిచూపు లేక చీకటిలోనే ఉండిపోతున్నారని వారందరికీ వెలుగులు ప్రసాదించాలంటే మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి, తద్వారా మన జిల్లాను అంధత్వ రహిత జిల్లాగా మార్చాలని, ఈ విషయంపై అవగాహన కలిగించుకొనేందుకు ఈ అవగాహన బోర్డులు, పత్రాలు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. 'ఐ' బ్యాంక్ సెక్రటరీ డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆగష్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు విద్యాలయాలలో, పలు ముఖ్య ప్రదేశాలలో నేత్రదాన అవగాహన శిబిరాలు ద్వారా లఘు చిత్రాలు ప్రదర్శించి నేత్రదాన అవగాహన పత్రాలు అందజేస్తామని, తద్వారా ప్రజలంతా అపోహలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలన్నారు. ఇప్పటి వరకు ఈ 'ఐ' బ్యాంక్ ద్వారా 6072 కార్నియాలు సేకరించి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి తదితర ముఖ్య ప్రాంతాలలో నేత్రదాన అవగాహన



పెంచడానికి 'ఐ' బ్యాంక్ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి మల్లిఖార్జునరాజు, 'ఐ' బ్యాంక్ చైర్మన్ దాకమర్రి శంకరరావు, కోశాధికారి దాసరి సాయికృష్ణ, 'ఐ' బ్యాంక్ మేనేజర్ నానాజీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో ఇల్లు, ఇతర సామాన్లు నష్టపోయిన కుటుంబాలకు

## త్వరగా నష్ట పరిహారం ఇప్పించవల్సింది

కాకినాడ (విజయభాను న్యూస్) : గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ ముందుగా వర్షాలు మరియు వరదలు వల్లన నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అతి తక్కువ సమయంలో అందించినందుకు ముఖ్యమంత్రి రంగ స్వామి కి కృతజ్ఞతలు తెలియజేసి, వరదల్లో ఇల్లు మరియు ఇతర సామాన్లు నష్టపోయిన కుటుంబాలకు త్వరగా నష్టపరిహారం ఇప్పించవల్సింది గా రంగ స్వామిని అసెంబ్లీ మూలంగా కోరారు. అలాగే గత 6 సంవత్సారాలు గా ఓఎన్‌జిఎస్ ద్వారా అగ్ని కుల క్షత్రియుల కు రావలసిన నష్టపరిహారం అందించినందుకు కూడా ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఓఎన్‌జిసి ద్వారా కొత్తగా రావలసిన నష్టపరిహారం సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తి చేసి నగదు జమచెయ్యాలి అని అసెంబ్లీ లో ప్రసంగించారు. గత ఇరవై ఐదు సంవత్సరలు గా యానాం లో జరిగిన అవినీతి అక్రమాలు మరియు ప్రజా ధనం వృధా చెయ్యడం గురించి శాసనసభ లో చర్చను లేవనెత్తారు. అలాగే గత పాలనలో నిధులు కేవలం ఉపయోగం లేని కట్టడాల నిర్మించడానికి మాత్రమే కోట్ల రూపాయల ధనం దుర్వినియోగం అవ్వడం గురించి ప్రస్తావించారు. తాత్కాలిక ఢిల్లీ స్పెషల్ రెప్రెసెంటేటివ్ పదవికి ఎటువంటి ప్రోటోకాల్ లేదు అని కేవలం ప్రజలచేత ఎన్నికోబడిన ఎమ్మెల్యే మరియు ఎంపీ లకు మాత్రమే జీవో నంబరు 5, 1986 ద్వారా ప్రోటోకాల్ ప్రభుత్వం ద్వారా వుంది అని ఇది అధికారులు అందరూ గుర్తించుకోవాలి అని తెలియజేశారు. అలాగే జీవో కాపీ లను శాసన సభలో వున్న 33 ఎమ్మెల్యే లకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న ఆయుష్మన్ భారత్ పథకాన్ని పసుపు కార్డ్ దారుల కి కూడా వర్తింప చేసి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఆయుష్మన్ భారత్ పథకం ద్వారా యానాం కు 26 కిలో మీటర్ల దూరం లో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళితే



రోగులకు సరైన వైద్య సహాయం అందటం లేదు అని దానికి కారణం, గత ప్రభుత్వం లో సుమారుగా ఏడు కోట్ల రూపాయలు ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకపోవటం వల్లన అని ప్రస్తావిస్తూ, కావున ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరలో బకాయిలు విడుదల చెయ్యాలి అని కోరారు. యానాం ప్రజలకు ముఖ్యం గా కావలసినవి ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాలు తప్ప ఉపయోగం లేని పనికిమాలిన ప్రాజెక్ట్ లు అవసరం లేదు అని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పార టీచర్స్ సమస్యను, మిల్క్ బోయిలర్స్ ఉద్యోగుల సమస్యల పైన చర్చించారు. అలాగే కోట్ల రూపాయల తో కట్టిన ఓబ్లిక్ టవర్, బొటానికల్ గార్డెన్ మరియు ఇసుక దిబ్బల మీద పనుల వల్లన యానాం ప్రజలకు ఒక్క రూపాయి ఉపయోగం లేదు అని ముఖ్యమంత్రి దృష్టికి అసెంబ్లీ ద్వారా తీసుకువెళ్ళారు.

# అరాచకాలు సృష్టించడమే వైసీపీ సిద్ధాంతమా

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఆరాచకాలు, అసంఘిటిత కార్యక్రమాలకు అడ్డాగా వైసిపీ ప్రభుత్వం తయార యిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు. టి డి పి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజక వర్గంలో పర్యటించడానికి వెళితే అడుగడుగునా వైసిపీ కార్యకర్తలు అడ్డు తగలడం, ఆరాచకాలు సృష్టించడం మంచి పద్ధతి కాదని గంటా నూక రాజు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు వెళితే వైసిపీ ప్రభుత్వానికి ఉలుకుపాటు ఎందుకని గంటా నూకరాజు ప్రశ్నించారు. అల్లరిమూకలను తరలించి తెలుగుదేశం పార్టీ జెండాలను, అన్న క్యాంటీన్ వద్ద ఉన్న కటౌట్ లను తొలగించడం ఎంతవరకు సమంజసమని అడిగారు. మొన్న పలాస వెళ్ళేటప్పుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అడ్డుకున్నారని, ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడుని అడ్డుకుంటున్నారని అన్నారు. ఎక్కడ వారి ఆరాచ కాలు బయట పడతాయోనని వైసిపీ ప్రభుత్వం బయపడుతుందని గంటా నూకరాజు అన్నారు.

### విద్యార్థి సంఘం నాయకులపై

# పోలీసులు దాడి ఖండించండి

### ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కార్యదర్శి పై దాడి చేసిన పోలీసులపై క్రిమినల్ కేసులు పెట్టాలి




కాకినాడ(విజయభాను న్యూస్) : విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని కోరుతూ ఈనెల 23న విద్యార్థి సంఘాలు జరిపిన బంద్ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ కృష్ణ జిల్లా కార్యదర్శి పవన్ పై పోలీసులు ముందస్తు అరెస్టు పేరుతో తన ఇంటి వద్ద పోలీసులు చేసిన హేయమైన దాడినీ ఎస్ఎఫ్ఐ కాకినాడ నాగర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.రాజా, నగర అధ్యక్ష, కార్యదర్శులు టి.మణికంఠ సాయి, ఎం.గంగా సూరిబాబు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ కి అనుమతి లేదని పోలీసులు అర్ధరాత్రి సమయంలో సైతం ముందస్తు అరెస్టుల పేరుతో విద్యార్థి సంఘాల నాయకులను అప్రజాస్వామిక పద్ధతిలో అరెస్టులు చేయడం దుర్మార్గమని అన్నారు. ఇది పోలీసు వ్యవస్థకే మాయనీ మచ్చని వాపోయారు. ఇదే క్రమంలో ఎస్.ఎఫ్.ఐ కృష్ణా జిల్లా కార్యదర్శి పవన్ పై ఏఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్ కలిసి పిడిగుద్దులు గుద్ది, మోకాళ్ళతో చాతి పై నొక్కి తీవ్ర అవస్థకు గురికావడంతో మచిలీపట్నం ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుందిగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో విజయవాడ ఆస్పత్రికి తరలించారు అన్నారు. పవన్ పై దాడికి పాల్పడిన ముగ్గురు పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే పద్ధతి కాకినాడలో కూడా పోలీసులు 23వ తారీఖున బంద్ కు సహకరించాలని ఆనంద భారతి స్కూల్ బయట ప్రచారం చేస్తున్న ముగ్గురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో పెట్టి రెండు గంటల తర్వాత విడుదల చేయడం జరిగిందన్నారు.

కాకినాడ నగరంలో వివిధ కళాశాల వద్ద, పాఠశాల వద్ద బంద్ ను జయప్రదం చేయాలని ప్రచారం చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ కార్యకర్తలను అమ్మాయిలు అనీ చూడకుండా ఫోటోలు తీసి భయపెట్టె పద్ధతి మంచిది కాదని హెచ్చరించారు. పోలీసులు నిజంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని సమస్యలు పరిష్కారం చేయకుండా పోరాటాలు చేసే వారిని నిర్బంధించాలని చూస్తే విద్యార్థులు కలుపుకొని పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నగర, కళాశాల నాయకులు సత్య, బాల, మహి, రమాదేవి, జ్యోతి, జయరాజు, సింహాద్రి, శాస్త్రి, జాను, రాజేష్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### జీవీఎంసీ నిధులు 93.5 లక్షలు మంజూరుతో

### బీటీ రోడ్లు పనులు ప్రారంభించిన 27వవార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి





విశాఖపట్నం (విజయభాను న్యూస్): 27వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి జీవీఎంసీ నిధులు 93.5 లక్షలు మంజూరుతో బీటీ రోడ్లు పనులు ప్రారంభించారు. జోన్- 3 కార్యాలయం రోడ్, అశోకనగర్, మాస్టర్ హెూమియో రోడ్, జనకిరామా వీధి, బుద్ధలవాని పాలెం, రామాటాకీస్ పువ్వులు మార్కెట్ రోడ్ తదితర మార్గాలు రోడ్లు బీటీ రోడ్లు పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి అన్నారు. త్వరలోనే దొండపర్తి, ద్వారకా నగర్, సీబీఎం కాంపౌండ్ ప్రాంతాల్లో కూడా డ్రైనేజీ, కాలువ నిర్మాణాలు పనులు జరుగుతాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసరావు, ఏఇ సత్యశ్రీ, వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్య నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మి శివప్రసాద్, పీ.వీ. రమణారావు, వెంకట సత్యనారాయణ, సచివాలయ ఏమినిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### మణిభూషణ్ 'జగన్నాథ వైకుంఠం' - పూరీ లో టైటిల్ ఆవిష్కరణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి అద్వర్యం లో టీవీ టూరిజం నిర్మాణం లో ప్రముఖ రచయత మరియు దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత మణి భూషణ్ గారి దర్శకత్వం లో " జగన్నాథ వైకుంఠం " - పూరి లో, ఒరిస్సా లోని ప్రముఖ పుణ్య క్షేత్రం జగన్నాథ స్వామి వారి సమక్షం లో ఈ చిత్రం టైటిల్ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు, అద్భుత, దివ్య, చైతన్యమైన దేవాలయాల సౌందర్యాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపించే చిత్రం ఇది, ఒరిస్సా లోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలు అయినా పూరి మరియు కోణార్క్ లో షూటింగ్ జరుపుకుని త్వరలో టీవీ టూరిజం ఛానల్ లో విడుదల కు సిద్ధం చేస్తున్నామని నిర్మాత హీరో ఆదిత్య భూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటకులకు అఖండ భారతదేశంలోని నాలుగు సుప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, ద్వారక,పూరీ, రామేశ్వరం లను కలిపి చార్ ధామ్ గా వ్యవహరిస్తారు. సోలుగు పుణ్యక్షేత్రాలకు చార్‌ధాం హెూదాను ఆపాదించాడు.



వైఎస్ఆర్ సిపి పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి ఢిల్లీలో గురువారం ఉప రాష్ట్రపతి నివాసంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు ఉపరాష్ట్రపతి తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశారు.

# సీఎం జగన్‌ను కలిసిన పీవీ సింధు, రజని



అమరావతి: భారత స్టార్ షట్లర్ పీవీ సింధు, అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి రజనీ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిసిన సింధు బర్మింగ్‌హామ్‌లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్-2022లో తాను గెలిచిన బంగారు పతకాన్ని చూపించారు. ఈ సందర్భంగా కామన్వెల్త్ గేమ్స్‌లో సాధించిన విజయాల పట్ల పీవీ సింధు, రజనీని సీఎం జగన్ అభినందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా, శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఉన్నారు. క్యాంపు కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్.జగన్‌ను కలిసిన రాష్ట్రానికిచెందిన సుప్రసిద్ధ అంతర్జాతీయ క్రీడాకారులు, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, హాకీ క్రీడాకారిణి రజని. కామన్వెల్త్ గేమ్స్‌లో సాధించిన ఘనవిజయాలపట్ల అభినందనలు తెలియజేసిన సీఎం.



# మహానగరంలో అభివృద్ధి శూన్యం

- వివిధ రూపాల్లో పన్నులు పెంచి ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్నారు
- కేంద్ర విదేశీ వ్యవహారాలు & పార్లమెంట్ వ్యవహారాల ఉప శాఖ మంత్రి వి మురళీధరన్ ను కలిసిన గంకల కవిత అప్పారావు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కేంద్ర విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంట్ వ్యవహారాల ఉప శాఖ మంత్రి వి మురళీధరన్ ను ఎమ్ ఎల్ సి పి.వి.ఎల్.ఎందుకు మాధవ్,మాజీ శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు సమక్షంలో గురువారం నాడు నగరంలో గ్రేటర్ విశాఖ 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛమ్ అందజేశారు.ఈ సందర్భంగా వార్డులో గల పలు సమస్యలను ఆమె కేంద్ర విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంట్ వ్యవహారాల ఉప శాఖ మంత్రి వి మురళీధరన్ ను దృష్టికి తీసుకొని వెళ్లారు.విశాఖ నగరంలో అభివృద్ధి శూన్యం అని,నగర అభివృద్ధికి పాటుపడకుండా పన్నులను పెంచి నగర ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె తెలిపారు. జీవీఎంసీ కౌన్సిల్ లో జరిగిన కౌన్సిల్ తీరును మురళీధరన్ కు ఆమె వివరించారు.రక్షణ గోడ లేక కొండ వాలు ప్రాంతపు ప్రజలు పడుతున్న ఇబ్బందిని గూర్చి వివరించారు.కేంద్రం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పథకాలను నడుపుతుందని ఇలాగే వ్యవహరిస్తే త్వరలో ప్రజలు తగిన గుణ పాఠం చెప్తారని కేంద్ర విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంట్ వ్యవహారాల ఉప శాఖ మంత్రి వి మురళీధరన్ ను అన్నారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యల పట్ల గంకల కవిత అప్పారావు నిరంతర పోరు పట్ల మురళీధరన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహానికి ప్రతి జిల్లాలో శిక్షణ కార్యక్రమాలు

**- నోడల్ గోశాలల నిర్వాహకులు, గో ఆధారిత వ్యవసాయ రైతుల శిక్షణా కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి**



తిరుమల /తిరుపతి (విజయభాను న్యూస్): రసాయన ఎరువులు క్రిమిసంహారక మందుల నుంచి నేల తల్లిని కాపాడటమే ధ్యేయంగా, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రైతు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. శ్వేతా భవనం లో గురువారం టీటీడీ గోసంరక్షణ శాల ఆధ్వర్యంలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని ప్రకృతి వ్యవసాయ రైతులకు, రాష్ట్రంలోని నోడల్ గోశాలల నిర్వాకులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం చేపట్టింది. కార్యక్రమానికి టీటీడీ ఛైర్మన్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విభాగాన్ని ఏర్పాటు చేసి రైతులను ఈ దిశగా అడుగులు వేయిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా టీటీడీ కూడా గో సంరక్షణ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులకు టీటీడీ గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేస్తోందన్నారు. నోడల్ గో శాలలు తమ పరిధిలో ఉన్న గోశాలలను సమన్వయం చేసుకుంటూ, వాటి నిర్వాహకులకు ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు టీటీడీ ఉచితంగా ఆవులు, ఎద్దులు ఇస్తోందన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలి, ఆ ఉత్పత్తులను టీటీడీ ఎలా సేకరిస్తుందనే అంశాలపై నిపుణులతో అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరూ తమ పరిధిలోని మిగిలిన రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని చైర్మన్ పిలుపునిచ్చారు. గో పోషణకు ఇబ్బంది ఉన్న గోశాలల ను ఆదుకునే ఆలోచన చేస్తామన్నారు. గో ఆధారిత వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులతో తిరుమల శ్రీవారికి గత ఏడాదిన్నరగా ప్రసాదాలు తయారు చేస్తున్నామని, ఇది శాశ్వతంగా కొనసాగేందుకు రైతులను గో ఆధారిత వ్యవసాయం వైపు నడిపించే లా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. రైతులు గో ఆధారిత వ్యవసాయం పై దృష్టిపెట్టి నేలతల్లిని, తద్వారా మానవాళిని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇస్కాన్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీ రేవతి రమణ దాస్ మాట్లాడుతూ, టీటీడీ గోవు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలిపేలా చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఆవు పాలు అల్జీమర్స్ రాకుండా చేయడానికి మంచి మందులా పని చేస్తాయన్నారు. గో సంరక్షణ, గో ఆధారిత వ్యవసాయం అంశాల్లో ఇస్కాన్ టీటీడీ తో కలసి పనిచేస్తోందన్నారు.

గోమాత వైశిష్ట్యం, గో ఆధారిత వ్యవసాయం వలన సమాజానికి కలిగే మేలును ఆయన వివరించారు. టీటీడీ గో సంరక్షణ కమిటీ సభ్యులు శ్రీ రామ్ సునీల్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల గురించి అప్పట్లో దివంగతముఖ్యమంత్రి వైయస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎంతో ఆలోచించి ఉచిత విద్యుత్, వ్యవసాయ రుణాల మాఫీ లాంటి కార్యక్రమాలు అమలు చేశారని చెప్పారు. ఆయన కుమారుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా లాంటి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రకృతిని కాపాడటానికి రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహిస్తున్నారన్నారు. స్వతహాగా రైతు బిడ్డ , గో ప్రియుడు అయిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టీటీడీ పెద్ద ఎత్తున ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. టీటీడీ ఈవో ఎ వి ధర్మారెడ్డి, జెఈవో లు సదా భార్గవి, వీర బ్రహ్మం, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథ రెడ్డి , శ్వేతా డైరెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

**ఆవుల పంపిణీ......**

గో ఆధారిత వ్యవసాయం చేస్తున్న తిరుపతి జిల్లా డివి సత్రం కు చెందిన రైతులకు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి 8 గోవులను ఉచితంగా అందించారు . గోవులను తీసుకుని వెళుతున్న వాహనాన్ని ఆయన జెండా ఊపి సాగనంపారు .



# వినియోగదారులకు సత్వర సేవలందించడమే విద్యుత్తు సంస్థల ధ్యేయం

**- ఎపిఈపిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు**



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సత్వర సేవలందించడమే విద్యుత్తు సంస్థల ధ్యేయమని అందుకనుగుణంగా ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఈపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు సంస్థ అధికారులకు సూచించారు. ఎపిఈపిడిసిఎల్ విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ ఏపిఈఆర్సీ నిర్దేశించిన ఎస్ ఓ పి (స్టాండర్డ్స్ అఫ్ పెర్ఫార్మన్స్) ప్రమాణాలకనుగుణంగా విద్యుత్తు వినియోగ దారులకు త్వరితగతిన మెరుగైన సేవలందించేందుకు సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. విద్యుత్తు వినియోగదారులకు నిర్ధిష్టకాలపరిమితిలో సేవలందిం చడంలో అలసత్వం ప్రదర్శించే అధికారులకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. విద్యుత్తు ప్రమాదాల నివారణ చర్యలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, విద్యుత్తు భద్రతా ప్రమాణాల అమలు కొరకు సిబ్బందికి అవసరమైన శిక్షణాకార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యుత్తు ప్రమాదాలకు బాధ్యులైన అధికారులపై విచారణ అనంతరం తీవ్ర చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు క్షేత్రస్థాయిలో విద్యుత్తు వ్యవస్థను పటిష్టవంతం చేయాలని సూచించారు. ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతు పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు పంపిణీ నష్టాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్తు బకాయిలను 100% వసూలు చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ఆగష్టు వరకు పేరుకుపోయిన వివిధ ప్రభుత్వ సర్వీసుల బకాయిల మొత్తాలను సెప్టెంబర్ 10వ తేదీలోపు చెల్లించిన ప్రభుత్వ శాఖలకు, మున్సిపాలిటీలకు, పంచాయతీలకు ఏపిఈఆర్సీ నిబంధనలకు అనుగుణంగా సర్ ఛార్జ్ ను రద్దు చేస్తామని పేర్కొన్నారు. జగనన్న కాలనీలకు విద్యుదీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. సంస్థ పరిధిలో వ్యవసాయ విద్యుత్తు సర్వీసులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.



విద్యుత్తు సంబంధిత సమస్యల పరిష్కారానికి వినియోగదారులు టోల్ ఫ్రీనంబరు 1912కు కాల్ చేయడం ద్వారా, వాట్సాప్ నెంబరు 8500001912కు సందేశం పంపించడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ అంశంపై వినియోగదారుల్లో అవగాహనను పెంపొందించేందుకు తగిన ప్రాచుర్యం కల్పించేందుకు సిబ్బంది మరింత కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్ ప్రసాద్, డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం, సీజిఎంలు వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, జి.చిరంజీవిరావు, సి.శ్రీనివాసమూర్తి, ఎస్.మసిలా మని, బి.రామచంద్ర ప్రసాద్, జె.శ్రీనివాసరావు, ఏ.వి.వి.సూర్యప్రతాప్, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.రవీంద్ర, ఐదు సర్కిళ్ల అధికారులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com